# వెన్నునొప్పులను మటుమాయం చేసే సరికొత్త చికిత్సకు అర్త్ శ్రీకారం

జయమహల్, మార్చి 10 ( ఆన్‌లైన్): వెన్నునొప్పులకు సంబంధించిన సమస్యలను త్వరతగతిన మటుమాయం చేసే సరికొత్త వైద్యవిధాన ప్రక్రియలకు ఆర్త్ పరిశోదనా కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన వివరాలను సంస్థ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ ఎస్ ఆచార్య గురువారం ఇక్కడ పాత్రికేయుల సమావేశంలో ప్రకటించారు. ఆయుర్వేద పద్ధతిని అనుసరించి పంచకర్మ విధానాల ద్వారా 21 రోజుల పాటు ఈ విశిష్ట ఔషదాన్ని వినియోగించడం వల్ల వెన్నునొప్పులు 99 శాతం మాయమవుతాయని అచార్య ఘంటాపదంగా చెబుతున్నారు. అతి తక్కువ సమయంలో నే వెయ్యి మందికి పైగా వెన్ను నొప్పి రోగులపై ఈ కొత్త వైద్య ప్రక్రియను ఔషదాన్ని ప్రయోగించగా సత్ఫలితాలు కలిగియాన్నరు. సహజంగా 40 నుండి 65 వయస్సు లోపు వారిలో వెన్ను నొప్పి వుంటుందని వెల్లడించిన ఆయన తాము రూపొందించిన ఔషదం ఇలాంటి వారిపై రామభాణంలా పనిచేస్తుందన్నారు. పాత్రికేయుల సమావేశంలో పరిశోధనా కేంద్రం ముఖ్యకార్యనిర్వహణాధికారి రజత్ గుప్త తదితరులు పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతులలో జరిగే ఈ వైద్య ప్రకియ గురించి తెలుసుకోగోరే ఆసక్తి గలవారు 25222630,2525465 4,9845069363 నెంబర్లకు ఫోన్‌చేయాల్సి వుంటుంది.



విలేకర్లకు గురువారం వివరిస్తున్న అర్త్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ ఎస్ అచార్య